Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents..........

Satyamunakai Poratam REGD. No. 67970/97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2021-2023**
Valid upto 12/2023
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 200/-
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
Konaseema Dist., A.P., India.

Founder President:
A.O.T.L.E-India, Intl.
Marriage Registrar
www.aotle-india.org

Free Phone & whatsapp : 98493 85038
Personal : 70753 85038
E-Mail : satyamunakaiporatam@gmail.com
Personal e-mail: isaacekusuma@gmail.com

VOLUME : 29 JULY - AUGUST 2023 PAGES : 4 ISSUE 299-300

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

## క్రైస్తవ సహోదర సహోదరీల్లారా!

## మనం కలుసుకున్నప్పుడు ఎలా పలకరించుకోవాలో మీకు తెలుసా?

మన రక్షకుడు విమోచకుడు మరియు మన దేవుడు మన కొరకు తన స్వరక్తమిచ్చిన మన మహా దేవుడు అయిన యషువ మెస్సీయ మనకు మాదిరి మరియు మన బోధకుడు. ఆయన ఏమని చెప్పి పలకరించాడో అటులనే ఆయన ఏమని చెప్పి పలకరించమని చెప్పాడో ఇప్పుడు మనం వాక్యం ద్వారా చూద్దామా!

లూకా 24:36. వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచిమీకు సమాధానమవుగాకని వారితో అనెను.

మీకు సమాధానము కలుగును గాక: అని అన్నాడు. దానినే హెబ్రీలో షలోమ్ అని అంటారు.

యోహాను 20:19. ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసి కొనియుండగా యషువ వచ్చి మధ్యను నిలిచి “మీకు సమాధానము కలుగును గాక” అని వారితో చెప్పెను.

మీకు సమాధానము కలుగును గాక: అని అన్నాడు. దానినే హెబ్రీలో షలోమ్ అని అంటారు.

యోహాను 20:21. అప్పుడు యషువ మరల “మీకు సమాధానము కలుగును గాక”, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను.

మీకు సమాధానము కలుగును గాక: అని అన్నాడు. దానినే హెబ్రీలో షలోమ్ అని అంటారు.

యోహాను 20:26. ఎనిమిది దినములైన తరువాత ఆయన శిష్యులు మరల లోపల ఉన్నప్పుడు తోమా వారితో కూడ ఉండెను. తలుపులు మూయబడియుండగా యషువ వచ్చి మధ్యను నిలిచి “మీకు సమాధానము కలుగును గాక” అనెను.

మీకు సమాధానము కలుగును గాక: అని అన్నాడు. దానినే హెబ్రీలో “షలోమ్” అని అంటారు.

ఆయన “మీకు సమాధానము కలుగును గాక” (షలోమ్) అని చెప్పాడు. ఆయన తన శిష్యులకు కూడా “మీకు సమాధానము కలుగును గాక” (షలోమ్) అని చెప్పమనే చెప్పాడు.

మత్తయి 10:11. మరియు మీరు ఏపట్టణములోనైనను గ్రామములోనైనను ప్రవేశించునప్పుడు, అందులో ఎవడు యోగ్యుడో విచారణచేసి, అక్కడ నుండి వెళ్లువరకు అతని యింటనే బసచేయుడి.

12. ఆ యింటిలో ప్రవేశించుచు, ఇంటివారికి శుభమని చెప్పుడి.

13. ఆ యిల్లు యోగ్యమైనదైతే మీ సమాధానము దానిమీదికి వచ్చును, అది అయోగ్యమైనదైతే మీ సమాధానము మీకు తిరిగి వచ్చును.

గమనిక:- పై వచనములో “శుభమని” చెప్పిన దగ్గర సహితం “షలోమ్” అనే పదమే హెబ్రీలో ఉపయోగించబడినది. అంటే అర్థం అవుతుందా? ఆయన చెప్పిన మాట షలోమ్ అనగా మీకు సమాధానము కలుగును గాక అని ... కాని నేడు మనం ఉపయోగిస్తున్న పదములు ఏమిటి?

ఇద్దరు క్రైస్తవులు ఎవరైనా కలిస్తే.....

ప్రైస్ ద లార్డ్ అని, వందనములు అని, మరనాత అని, ఇంకా రకరకాలుగా వాక్యానికి వ్యతిరేకమైన పలకరింపులు ఉపయోగిస్తున్నారు. ఇవన్నీ మానవకల్పిత పదములే గాని అవి వాక్యానుసారం కావు. వాక్యానుసారంగా అయితే అందరు “షలోమ్” అనే పలకరించుకోవాలి.

మత్తయి 10:13. ఆ యిల్లు యోగ్యమైనదైతే మీ సమాధానము దానిమీదికి వచ్చును, అది అయోగ్యమైనదైతే మీ సమాధానము మీకు తిరిగి వచ్చును.

తెలుగు బైబిల్ 1818లో వచ్చింది. “షలోమ్” అనే హెబ్రీ పదాన్ని తెలుగులో అనేకచోట్ల వందనములు అని, కొన్ని చోట్ల శుభమని తప్పుడు తర్జుమా చేసారు. కాని వాస్తవానికి అవి కరెక్టు కాదు.

వందనములు అని తెలుగు బైబిల్లో వ్రాయబడిన ఈ క్రింది చోట్ల అన్నిసార్లు “షలోమ్” అనే హెబ్రీ బైబిల్లో ఉంది. గనుక “షలోమ్” అంటే వందనాలు అని కాదు, గుర్తించండి. అన్ని సంఘములు మతశాఖలు మాది మాత్రమే నిజమైన సంఘం అని డప్పాలు కొట్టే కొన్ని సంఘాలు ఉన్నాయి వారు “షలోమ్” అని చెప్పక వందనాలు అని అంటుంటారు. గనుక వందనాలు అని చెప్పేవారు కరెక్టు కాదని గుర్తించండి. అలాగే ప్రైస్ ద లార్డ అని చెప్పేవారికి అసలు బైబిలు వాక్యాధారమే లేదు.

ఇక “మరన్ ఆత” (1.కొరింథీ 16:22) అని చెప్పేవారు మరీ దరిద్రం ఎందుకంటే.. “మరన్ ఆత” అనే పదం ఒక హెచ్చరికను గుర్తు చేస్తుంది గాని గ్రీటింగును కాదు, గమనించండి.

రోమీయులకు 16:3,5,6,7,8,9,10,11,12,13,14,15,16,21,22,23, వచనాలలోని వందనములు అన్నీ “షలోమ్” అనే హెబ్రీ క్రొత్త నిబంధనలో వ్రాయబడినవి. ఇక 1,కొరింథీ 16:19,20 2.కొరింథీ 13:12, 13:13 ఫిలిప్పీ 4:21,22 కొలస్సీ 4:10,12,14,15,18, 1.థెస్స 5:26, 2.తిమోతి 4:19 తీతు 3:15, ఫిలె 1:23, హెబ్రీ 13:24 1.పేతురు 5:13,14

2.యోహాను 1:13 3 యోహాను 1:14 ఇవి కూడా “షలోమ్” అనే హెబ్రీ క్రొత్త నిబంధనలో వ్రాయబడినవి.

ఇక “శుభమని” తెలుగులో వ్రాయబడిన ఈ క్రింది వాక్యములన్నీ హెబ్రీలో “షలోమ్” అనే వ్రాయబడిఉన్నవి.

మత్తయి 28:9, గలతీ 1:3, ఎఫెస్సీ 1:2, ఫిలిప్పీ 1:2, కొలస్సీ 1:2, 1.థెస్స 1:1, 2.థెస్స 1:2, 1.తిమోతి 1:2, 2.తిమోతి 1:2, తీతు 1:4, ఫిలె 1:3, యాకోబు 1:1, 1,పేతురు 1:2, 2.పేతురు 1:2, 2.యోహాను 1:3,10, 11,13, యూదా 1:2, 3.యోహాను 1:1, ప్రకటన 1:4

దురదృష్టం ఏమిటంటే.... ఆయనను అప్పగించిన యూదా, ఆయనను అపహసించిన సైనికులు సహితం ఆయనకు షలోమ్ చెప్పారు. షలోమ్ చెపుతూ మనలను అప్పగించేవారు కూడా లేకపోలేదు సుమా!

మత్తయి 26:49. వెంటనే యషువ నొద్దకు వచ్చి బోధకుడా, నీకు శుభమని (షలోమ్) చెప్పి ఆయనను ముద్దు పెట్టుకొనెను.

మత్తయి 27:29. ముండ్లకిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడిచేతిలోనుంచి, ఆయన యెదుట మోకాళ్లూని యూదులరాజా, నీకు శుభమని (షలోమ్) ఆయనను అపహసించి.......

గనుక ప్రియ క్రైస్తవ సహోదర సహోదరీల్లారా! మీరు నిజంగా వాక్యానుసారంగా పిలవాలనుకుంటే “షలోమ్” అని చెప్పే పలకరించాలి. అది వాక్యానుసారం.

# బైబిల్ ప్రకారం మరియ కన్య కాదు అని నిరూపిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న సాతాను అనుచరుడు

లూకా 1:27 దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు యెలోహీం చేత పంపబడెను.

ఆ కన్యక పేరు మరియ.

మత్తయి 1:22 ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు.

యెషయా 7:14 కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.

మతపిచ్చి గాళ్ళు మాట్లాడే చాలా మాటలు యషువ మెస్సీయను నమ్మని యూదుల బోధను అనుసరించి మాట్లాడతారు. ఆ యూదులు ఈయన కన్యక గర్భవతియై కుమారుని కనును అనే యెషయా 7:14వ వచనమును తప్పుగా చిత్రీకరిస్తారు. దానిని యెషయా 7వ అధ్యాయమును చదివిస్తూ అది వేరే విషయం అని చెపుతారు. దానినే ఈ సోదిగాళ్ళు వక్రీకరిస్తూ అదే సోది క్రైస్తవ పాస్టర్లపై ప్లే చేస్తూ ఉంటారు. ఈ కహానీలోని మోసమును అర్థం చేసుకోలేని పాస్టర్లు కొంచెం ఇబ్బది పడుతూ ఉంటారు . ఇక దానిని ఆసరాగా తీసుకుని ఇక వాళ్ళ ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ, హేళన చేస్తూ ఇక వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు.

పోనీ ఈ సోదిగాళ్ళను అందరిని నేను పబ్లిక్కుగా సవాల్ చేస్తూ మరియ కన్యక అని నేను ఋజువుచేస్తాను నిలబడతారా అని అడుగుతున్నాను. స్టేజీలు, డిబేటులు అవసరం లేదు. ఇప్పుడే ఇక్కడే ఋజువుచేస్తాను. మీకు దమ్ము ధైర్యము ఉంటే తెలుసుకోండి.

మీరు యూదులు భ్రమపడుతున్నట్లే యెషయా 7:14 పక్కన బెడదాం. పాతనిబంధన ప్రవచనం ప్రక్కన పెడదాం. ఇప్పుడు చదవండి బైబిల్...

మరియ కన్యక అని ఈ వాక్యం ఋజువుచేస్తుంది, చూడండి, చదవండి.

లూకా 1:27 దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు యెలోహీం చేత పంపబడెను.

ఆ కన్యక పేరు మరియ.

ఇప్పుడు కన్యక ఎలా గర్భవతి అవుతుందో చూద్దాం...ఇప్పుడు చదవండి.

లూకా 1:26. ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో

27. దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు యెలోహీం చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ.

28. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి దయాప్రాప్తురాలా నీకు శుభమబీ సర్వాధికారి నీకు తోడైయున్నాడని చెప్పెను.

29. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి ఈ శుభవచన మేమిటో అని ఆలోచించు కొనుచుండగా

30. దూత మరియా, భయపడకుమబీ యెలోహీం వలన నీవు కృపపొందితివి.

31. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యషువ అను పేరు పెట్టుదువు అని చెప్పింది.

బైబిలును వక్రీకరించే మేధావుల్లారా! గాబ్రియేలను దూత ఎవరి దగ్గరకు వచ్చి ఈ మాటలు చెప్పింది? కన్యక అయిన మరియ దగ్గరకు కాదా???? ఇంకోసారి చదవండి ఈ వాక్యం.

లూకా 1:27. దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు యెలోహీం చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ.

అప్పుడు ఈ కన్యక అడుగుతుంది దూతని ...చదవండి

లూకా 1:34. అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననేబీ యిదేలాగు జరుగునని దూతతో అనగా

35. దూతపరిశుద్ధాత్మ నీమీదికి వచ్చునుబీ సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై యెలోహీం కుమారుడనబడును.

36. మరియు నీ బంధువురాలు ఎలీసబెతు కూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించియున్నదిబీ గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవమాసము,

37. యెలోహీం చెప్పిన యేమాటయైనను నిరర్థకము కానేరదని ఆమెతో చెప్పెను.

38. అందుకు మరియ ఇదిగో సర్వాధికారి దాసురాలనుబీ నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమెయొద్ద నుండి వెళ్లెను.

39. ఆ దినములయందు మరియ లేచి యూదా ప్రదేశములోని కొండ సీమలోనున్న ఒక ఊరికి త్వరగా వెళ్లి

40. జెకర్యా యింటిలో ప్రవేశించి, ఎలీసబెతుకు వందనము చేసెను.

41. ఎలీసబెతు మరియ యొక్క వందనవచనము వినగానే, ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను. అంతట ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొనినదై బిగ్గరగా ఇట్లనెను

42. స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు నీ గర్భఫలమును ఆశీర్వదింపబడును.

43. నా సర్వాధికారి తల్లి నా యొద్దకు వచ్చుట నా కేలాగు ప్రాప్తించెను?

44. ఇదిగో నీ శుభవచనము నా చెవినిపడగానే నా గర్భములోని శిశువు ఆనందముతో గంతులు వేసెను.

45. సర్వాధికారి ఆమెకు తెలియజేయించిన మాటలు సిద్ధించును గనుక నమ్మిన ఆమె ధన్యురాలనెను.

46. అప్పుడు మరియ యిట్లనెను నా ప్రాణము సర్వాధికారిని ఘనపరచుచున్నది.

47. ఆయన తన దాసురాలి దీనస్థితిని కటాక్షించెను

48. నా ఆత్మ నా రక్షకుడైన యెలోహీంయందు ఆనందించెను.

49. సర్వశక్తిమంతుడు నాకు గొప్పకార్యములు చేసెను గనుక ఇది మొదలుకొని అన్నితరములవారును నన్ను ధన్యురాలని యందురు. ఆయన నామము పరిశుద్ధము.

50. ఆయనకు భయపడువారిమీద ఆయన కనికరము తర తరములకుండును.

51. ఆయన తన బాహువుతో పరాక్రమము చూపెను వారి హృదయముల ఆలోచన విషయమై గర్విష్ఠులను చెదరగొట్టెను.

52. సింహాసనములనుండి బలవంతులను పడద్రోసి దీనుల నెక్కించెను

53. ఆకలిగొనినవారిని మంచి పదార్థములతో సంతృప్తి పరచి ధనవంతులను వట్టిచేతులతో పంపివేసెను.

54. అబ్రాహామునకును అతని సంతానమునకును యుగాంతమువరకు తన కనికరము చూపి జ్ఞాపకము చేసికొందునని మనపితరులతో సెలవిచ్చినట్టు

55. ఆయన తన సేవకుడైన ఇశ్రాయేలునకు సహాయము చేసెను.

56. అంతట మరియ, యించుమించు మూడు నెలలు ఆమెతోకూడ ఉండి, పిమ్మట తన యింటికి తిరిగి వెళ్లెను.

ఇప్పుడు చెప్పండి కన్యక గర్భవతి అయ్యిందా లేదా? ఆమెను ఏమంటారో తెలుసా మీకు?

42వ వచనం: స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు

49వ వచనం: అన్నితరములవారును నన్ను ధన్యురాలని యందురు.

ఆమెను మీరు ఏమని అంటున్నారు? మీలాంటి మంత్రప్రయోగపు కొడుకులకు బైబిలు ఏమి అర్థం అవుతుందిరా? నిజమేరా బైబిల్లో బూతులు ఉన్నాయి: ఎందుకంటే మీలాంటి వెదవలను తిట్టాలి గదా! అందుకొరకే అవి వ్రాయబడినవి. మచ్చుకు కొన్ని చూస్తారా?

యెషయా 57:3. మంత్రప్రయోగపు కొడుకులారా, వ్యభిచార సంతానమా, వేశ్యాసంతానమా, మీరక్కడికి రండి.

4. మీరెవని ఎగతాళి చేయుచున్నారు? ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు? మీరు తిరుగుబాటు చేయువారును అబద్ధికులును కారా?

హెబ్రీ 12:8. కుమాళ్లయినవారందరు శిక్షలో పాలుపొందుచున్నారు, మీరు పొందనియెడల దుర్బీజులేగాని (BASTARDS) కుమారులు కారు.

ఇంకా చాలా ఉన్నాయి మిమ్మల్ని తిట్టడానికి అవి సరిపోతాయి. అవి తర్వాత చూపిస్తాను. ప్రస్తుతానికి ఇవి చాలులే.

ఆయన పరిశుద్ధాత్మ వలన పుట్టాడని బైబిల్ చెపుతుంటే పనికిమాలిన యూదులు ఆయన మీద ద్వేషముతో అన్న మాటలు చూపిస్తారెందుకు పిచ్చి తుగ్లక్ లా పిచ్చి పిచ్చి వాగుళ్ళు వాగుతారెందుకు? మీరు మాకు బైబిల్ నేర్పడం ఏమిటి చెత్త! పాస్టర్లు అంటే మీకు చాలా చీప్ గా కనబడుతున్నారా?

యూదుల్లో కూడా మీకన్నా చాలా చెడ్డవారు ఉన్నారు...ఈనాడు మీరు ఎంత కలవరపడిపోతున్నారో ఆనాడు వాళ్ళు కూడా ఆయన దెబ్బకు తట్టుకోలేక కలవరపడిపోయి అలా నీచంగా మాట్లాడారు. అదే ఏడుపు మీరు ఇప్పుడు కంటిన్యూ చేస్తున్నారు.

అ.కార్య 13:45. యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు, పౌలు చెప్పినవాటికి అడ్డము చెప్పిరి.

46. అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి యెలోహీం వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే, అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు, గనుక ఇదిగో మేము అన్యజనులయొద్దకు వెళ్లుచున్నాము

47. ఏలయనగా నీవు భూదిగంతములవరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను అని సర్వాధికారి మాకాజ్ఞాపించెననిరి.

48. అన్యజనులు ఆ మాటవిని సంతోషించి యెలోహీం వాక్యమును మహిమపరచిరిబీ మరియు నిత్యజీవమునకు నిర్ణయింపబడిన వారందరు విశ్వసించిరి.

అ.కార్య 13:50. గాని యూదులు భక్తి మర్యాదలుగల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకును హింస కలుగజేసి, వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి.

1.థెస్స 2:15. ఆ యూదులు తమ పాపములను ఎల్లప్పుడు సంపూర్తి చేయుటకై సర్వాధికారియైన యషువను ప్రవక్తలను చంపి మమ్మును హింసించి,

16. అన్యజనులు రక్షణపొందుటకై వారితో మేము మాటలాడకుండ మమ్మును ఆటంకపరచుచు, యెలోహెంకి ఇష్టులు కానివారును మనుష్యులకందరికి విరోధులునై యున్నారు, యెలోహీం ఉగ్రత తుదముట్ట వారిమీదికి వచ్చెను.

మరియ కన్య కాదు అని “చెవిలో పువ్వు సంకలో గొడుగు” పెట్టుకున్న వాడికి చెప్పండి. బైబిల్ తెలిసిన వారికి మీరు చెప్పడానికి సరిపోరు. పళ్ళు ఇకిలించకండి. మడత పెట్టి మట్టిలో పెట్టేస్తాడు. దేవునితో గాని, దేవుని వాక్యంతో గాని (బైబిలుతో గాని) దైవసేవకులతో గాని వేళాకోళం, ఎకాసికం ఆడకండి. మునుకోలకు ఎదురుతన్నకండి అది మీకే ప్రమాదం.

అ.కార్య26:14 మేమందరమును నేలపడినప్పుడు సౌలా సౌలా, నన్నెందుకు హింసించుచున్నావు? మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టమని హెబ్రీభాషలో ఒక స్వరము నాతో పలుకుట వింటిని.

మీరు ఎవరైనా సరే.... బైబిల్ గురించి చెడుగా మాట్లాడే ముందు కాస్త ఒళ్ళు కళ్ళు దగ్గర పెట్టుకుని మరీ మాట్లాడండి. అనావసరంగా దేవుని ఉగ్రతకు గురికాకండి.

ప్రేమతో చెపుతున్నా...

కరెంటు వైరు ఎంత ప్రమాదమో దేవునితో వేళాకోళం కూడా అంతే ప్రమాదం. కోరి చావు కొనితెచ్చుకోకండి.



శ్రీకాకుళం జిల్లా ఎల్ ఎన్ పేట మండలం సిద్దాంతం గ్రామంలో జె. బాలు సేవకుల ఆధ్వర్యములో ఐజక్ ఇ. కుసుమ గారి యషువ మెస్సీయ నామములో 16మందికి బాప్తేస్మము ఇవ్వడము జరిగినది.

# ఏమిటో ఈ ఎలోహీం వారు ఈ అదోనై వారు?

ఒక ప్రక్క యెలోహీం వాక్యానికి గండి కొడుతూ మరో ప్రక్క యెలోహీం ని గౌరవిస్తున్నట్లు కటింగులు ఇవ్వడం ఈ సాతాను సంబంధులకే చెల్లింది.

మాటాడితే హెబ్రీ హెబ్రీ అంటూ ఎన్ని దుర్మార్గాలు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి.

ఒకడు అంటాడు సృష్టికర్త వారు అని. ఆయన పేరు మరుగుచేసేస్తూ ఉంటాడు. వాడి ప్రసంగం అంతా మీరు వినండి. అంతా సృష్టికర్త వారు అని అంటూనే నడిపిస్తాడు. ఆయన పేరేమిటి అని మీరు అడిగారనుకోండి. ఏదో సోది చెపుతాడు గాని ఆయన పేరు చెప్పడు.

మరి మోషేకి యెలోహీం తన పేరు చెప్పలేదా?

నా నామమును వ్యర్థముగా ఉచ్చరింపవద్దు అని అజ్ఞాపించలేదా? అంటే పేరు చెప్పకుండానే వ్యర్థముగా ఉచ్చరింపవద్దు అని చెప్పాడా? చూసారా వీళ్ళ మోసం? ఈ హెబ్రీ బోధకుల మోసం? ప్రజలు ఎక్కడున్నారు? ఏమి వింటున్నారు? అర్థం అవుతుందా?

వీళ్ళే యెలోహీం ని ఏదో పెద్ద గౌరవించేస్తున్నట్లు మాటకు ముందు ఎలోహీం వారు, అదోనై వారు అంటూ సాగదీస్తూ ఉంటారు. బైబిల్లో అలాఉందా? తెలుగు బైబిల్ లేక వేరే ఏ బైబిల్ అయినా సరే తీసేద్దాం. హెబ్రీ బైబిల్లో ఎలోహీం వారు, అదోనై వారు అని ఉందా? ఉంటే చూపించమనండి.

ఈ మహా పండితుల నోట యెలోహీం పేరు మాత్రం రాదు. ఎందుకంటే దానిని వీళ్ళ నోటనుండి రానివ్వకుండా పరమతండ్రే బేన్ చేసేసాడు. ఆ సంగతి వీళ్ళకి ఇంకా అర్థం కాలేదు. రబ్బీల దగ్గర బోధలు నేర్చుకుంటే ఇలాగే ఉంటుంది. ఏమి భక్తి? ఏమి వినయం?

పైగా వీళ్ల పనికిమాలిన లాజిక్ ఏమంటే.... మన తండ్రిని మనం పేరుతో పిలుస్తామా? అని ఎదురు అడుగుతారు. ఒరే పిచ్చి సన్యాసుల్లారా! మీ తండ్రి పేరేమిటి అంటే పేరు (హాషేం) అని చెపుతారా ఎవరైనా? చెప్పే మీకు బుద్ధిలేకపోయినా వినేవారికైనా ఉండాలి గదా! ఏమి హెబ్రీ బోధలురా ఇవి? మీరు గుంటనక్క బోధలు చేస్తూ ఇతరులను మీరేమి విమర్శిస్తారు? గనుక ముందు మీరు మీ అజ్ఞానం నుండి బయటకు రండి. ప్రవక్తలందరు ఆయన నామములో ప్రవచించారా లేక మీకులా ఎలోహీం వారు, అదోనై వారు అంటూ సోది చెప్పుకుంటూ వెళ్ళారా? హెబ్రీ బైబిల్లో ఆయన పేరే లేదా? అంత గొప్ప హెబ్రీ బైబిల్ చదువుతున్నారారా మీరు? అమాయకులను మోసం చేసి పబ్బం గడుపుకోవడం కాదు పబ్లిక్కులోకి వచ్చి మాట్లాడండి. మీ సంగతి ఏమిటో ప్రజలకు తెలుస్తుంది. అబద్ధ ప్రవక్తలు సహితం యెలోహీం పేరున ప్రవచనాలు అందించారు. వాళ్ళకి ఉన్న జ్ఞానం కూడా మీకు లేదు. మీరు హెబ్రీ బోధకులా? సిగ్గుచేటు, సిగ్గుచేటు.

హెబ్రీ బైబిల్లో ఆయన పేరు లేదా? మోషేకు యెలోహీం తన పేరునూ చెప్పలేదా? వెదవ పనులు చేసే దగ్గర భయం ఉండదు గాని యెలోహీం పేరును ఉచ్చరించే దగ్గర మీకు భయం వేసేస్తోందా? ఆయన తన పేరును ఉచ్చరించవద్దని మీకు చెప్పాడా? మీరేమి బోధకులురా బాబు?

బారూక్ హాషేం అన్నాడు ఒకడు. హాషేం అంటే ఏమిటి? అని అడిగాను. యెలోహీం పేరు అన్నాడు. హెబ్రీ బైబిల్లో చూపించు అన్నాను. ఈ పేరునేనా యెలోహీం మోషేకు చెప్పింది అని అడిగితే ఇక నోటి మాట లేదు. ఇలాంటి దొంగలను విశ్వాసులు ఎలా బోధకులుగా అంగీకరిస్తున్నారు? అంటే విశ్వాసులు కూడా డమ్మీ గాళ్ళు అన్నమాట.

## ఎనోషు ఏ నామములో ప్రార్థన చేసాడు?

ఆది 4:26 మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను, అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది.

ఎనోషు యెలోహీం వారు, అదొనై వారు అని ఉచ్చరిస్తూ ప్రార్థన చేసాడా? కొంచెం హెబ్రీ బైబిల్లో చూసి చెప్పండి హెబ్రీ పండితులారా?

## అబ్రాము ఏ నామములో ప్రార్థన చేసాడు?

ఆది 13:4 తాను మొదట బలిపీఠమును కట్టినచోట చేరెను. అక్కడ అబ్రాము యావె నామమున ప్రార్థన చేసెను.

అబ్రాము యెలోహీం వారు, అదొనై వారు అని ఉచ్చరిస్తూ ప్రార్థన చేసాడా? కొంచెం హెబ్రీ బైబిల్లో చూసి చెప్పండి హెబ్రీ పండితులారా?

## ఇస్సాకు ఏ నామములో ప్రార్థన చేసాడు?

ఆది 26:25 అక్కడ అతడొక బలిపీఠము కట్టించి యావె నామమున ప్రార్థనచేసి అక్కడ తన గుడారము వేసెను. అప్పుడు ఇస్సాకు దాసులు అక్కడ బావి త్రవ్విరి.

లేవీయులు (యాజకులు) ప్రజలను ఏ నామములో ఆశీర్వదించారు?

సంఖ్యా 6:22. యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఈలాగనుము

23. మీరు ఇశ్రాయేలీయులను ఈలాగు దీవింపవలెను.

24. యావె నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక,

25. యావె నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక,

26. యావె నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక.

27. అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను.

## ఇశ్రాయేలు శత్రువు అయిన ఫరో ఏ నామమును ప్రచురపరిచాడు?

నిర్గమ 9:16 నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట నా నామమును ప్రచురము చేయునట్లును ఇందుకే నేను నిన్ను నియమించితిని.

ఆయన నామమును అసలు ఉచ్చరించవద్దని ఆయన చెప్పలేదు గాని వ్యర్థముగా ఉచ్చరించవద్దని చెప్పాడు: ఆయన నామమునుబట్టి అబద్ధప్రమాణము చేయకూడదు అని చెప్పాడు, ఆయన నామమును అపవిత్రపరచకూడదు అని చెప్పాడు, నామమును దూషించకూడదు అని చెప్పాడు. మీకు హెబ్రీ పిచ్చి పీక్ లెవెల్ కి వెళ్ళిపోయి ఇలాంటి పనికిమాలిన వేషాలు వేస్తున్నారు.

నిర్గమ 20:7 నీ యెలోహీం అయిన  యావె నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు, యావె తన నామమును వ్యర్థముగా నుచ్చరింపు వానిని నిర్దోషిగా ఎంచడు.

లేవీ  19:12 నా నామమునుబట్టి అబద్ధప్రమాణము చేయకూడదుబీ నీ యెలోహీం నామమును అపవిత్రపరచకూడదు, నేను యావెను.

లేవీ 22:32 నా పరిశుద్ధనామమును అపవిత్రపరచకూడదు, నేను ఇశ్రాయేలీయులలో నన్ను పరిశుద్ధునిగా చేసికొందును,

లేవీ 24:16 యావె నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను, సర్వసమాజము రాళ్లతో అట్టి వానిని చావ గొట్టవలెను. పరదేశియేగాని స్వదేశియేగాని యావె నామమును దూషించిన యెడల వానికి మరణశిక్ష విధింపవలెను.

ఈ హెబ్రీ పిచ్చి పుల్లయ్యలకు ఇంకో జబ్బు ఉంది: అదేమంటే.... వీళ్ళకి బైబిలు సరిపోదు హెబ్రీ రబ్బీలు వ్రాసుకున్న తప్పుడు గ్రంథాలు చదువుతూ ఉంటారు. మొన్న ఒకడు ప్రసంగం చేస్తూ ఎర్ర సముద్రాన్ని 12 పాయలుగా విడగొట్టాడంట. ఆ పన్నెండు పాయలు పన్నెండు గోత్రాలంట. (70 పాయలుగా విడగొడితే 70 ఈతచెట్లు అని చెపుతాడేమోమరి?) అది బైబిల్లో లేదంట ఏదో ఒక బుక్ లో ఉందట. అంటే వీడికి నమ్మడానికి బైబిల్ సరిపోదన్నమాట. యూదులు తాల్మూద్ అనే బుక్ లో మెస్సీయ గారి తల్లి అయిన మరియ గురించి ఏమి వ్రాసుకున్నారో ముస్లిములు  హిందువులు తరచుగా చూపిస్తున్నారు. అది కూడా వీరు నమ్ముతారా మరి? ఎంత దౌర్భాగ్యానికి ఒడిగట్టేస్తున్నారు? ఎంత దరిద్రమైన స్తితి ఇది?

ఆయన పేరు యావె అని బైబిల్ చెపుతుంటే....

యాహ్వే అంటాడు, యహ్ వహ్ అంటాడు ఇంకొకడు, ఉచ్చరింపశక్యముకాని నామము అని YHWH అని వ్రాసుకుంటారు. ఆయన ఉచ్చరింపలేని నామమును లేవీయులను ఎలా ఉచ్చరించమని చెప్పాడు?

సంఖ్యా 6:27. అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను.

దేశసంచారులును మాంత్రికులును సహితం తండ్రి నామమును ఉచ్చరిస్తున్నారు. మరి వీళ్ళకేమి పోయేకాలం వచ్చింది?

అ.కార్య 19:13 అప్పుడు దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు శౌలు ప్రకటించు యషువ తోడు మిమ్మును ఉచ్చాటన చేయుచున్నానను మాట చెప్పి, దయ్యములు పట్టినవారిమీద సర్వాధికారి అయిన యషువ నామమును ఉచ్చరించుటకు పూనుకొనిరి.

ఒకానొకనాడు:

అలనాడు మోషేతో ప్రకటించిన నామము
యావె నామము యావె నామము
యావె నామము యావె నామము
యావె నామము సత్యమైనది
యావె నామము నిత్యమైనది
యావె నామము తరతరముల నామము
యావె నామము జ్ఞాపకార్ధ నామము

అని పాటలు వ్రాసి పాటలు పాడి ఆ పాటలు రికార్డింగు చేసి ఇప్పుడు ఆ నామమునే పలుకకుండా ఎలోహీం వారు, అదోనై వారు అనీ అంటున్నారంటే... వీరు యెరూషలేము నుడి యెరికోకు దిగినవారా లేక యెరూషలేము నుండి సీయోనుకు ఎక్కినవారా? ఒకసారి గమనించండి.

యావె యే యషువ మెస్సీయగా శరీరము ధరించి మనుష్యుల మద్యకు మానవునిగా వచ్చినవాడు అని బల్లగుద్ది బోధించనవ్యక్తి, పత్రికలలో సవాల్ చేసి ప్రకటించినవాడు ఎదురుతిరిగి ఒక పనికిమాలిన వెదవతో జతకట్టి ఇప్పుడు యషువ దేవుడు కాడు కేవలం కుమారుడు మాత్రమే అంటూ దిగజారి సున్నతి తప్పు అని అనేకసార్లు మాట్లాడిన పెద్దమనిషి ఇప్పుడు సున్నతి సున్నతి అంటూ పిచ్చి పిచ్చి ప్రేలాపనలు ప్రేలుతూ మాట్లాడుతున్నాడంటే... అప్పుడున్న ఆత్మ తప్పా లేక ఇప్పుడు అతను ఉన్న స్తితి తప్పా ఆలోచించండి. నా దగ్గర ఉన్నప్పుడు సిం హంలా ఉన్నాడు ఇప్పుడు కుక్కలా ఒకడి క్రింద బానిసగా బ్రతుకుతున్నాడు. (జూడాయిజం అంటేనే బానిస బ్రతుకు, అది మోయలేని కాడి) యషువ మెస్సీయ దానిని చావబాది దాని నుండి మనలను విమోచించాడు. వీళ్ళు కొవ్వు ఎక్కి కొట్టుకుని ఆ బానిసత్వంలో చిక్కుకున్నారు.

తోరా (ధర్మశాస్త్రం) నుండి ఆయన మనలను విమోచిస్తే వీళ్ళేమో తోరా, తోరా అంటూ సాతాను గాడి తూరలో దూరారు.

ఆత్మ వెలుగును పోగొట్టుకుని కొవ్వొత్తుల వెలుగులో బ్రతుకుతున్నారు. ఇక ఎంతసేపు పండుగలు పబ్బాలు అంటూ పీకలదాకా మెయ్యడమే సరిపోతుంది. సత్యసువార్తను ఏనాడో వదిలేసారు. చెత్త బోధలు చేస్తూ సతికిలబడి ఉన్నారు.

విశ్వాసులారా! మోసపోకండి. ఎలోహీం వారు, అదోనై వారు అని వారు ఏదో యెలోహీం ని ఘనపరిచేస్తున్నట్లు ఇస్తున్న కటింగులు చూసి మోసపోకండి. మిమ్ములను ఆల్రడీ యెలోహీం నామమును ఉచ్చరించకుండా నాశనం చేసేసారు. హృదయంలో జూడాయిజం పెట్టుకుని (అందుకే వీళ్ళకి సున్నతి అవసరం అయ్యింది) పైకి మాత్రం యషువ మెస్సీయను నమ్మినట్లు నటిస్తున్నారు. అదీ మీకు తెలియదు. వీళ్ళ బోధంతా బండ మీద సర్పపు బోధ. అంత ప్రమాదం. వాళ్ళ నటన చూసి మోసపోకండి. యూదులు సూపర్ యాక్టర్స్ (యెహెజ్కేల్ 33:31–33) వాళ్ళ అంతరంగం ఏమిటో చూడగలిగే ఆత్మను పొందుకోండి (అ.కార్య 13:6–10). గింజలు పొట్టు ఒకేరకంగా ఉంటాయి. దానిని వేరు చేసేది నీరు (పరిశుద్ధాత్మ) మాత్రమే..గనుక కనిపెట్టి మీ రక్షణను కాపాడుకోండి. యూదయా బోధల్లోకి వెళ్లి నరకానికి పోకండి. షలోం.

# మూడు మేకులు పీక్కోలేనివాడు దేవుడేమిటి? అనే మతోన్మాదికి నా ప్రశ్న :

ఒక మూర్ఖ మతోన్మాదిని అడిగా

మూడు మేకులు అని బైబిల్లో ఎక్కడ చదివావురా నువ్వు అని? దానికి సమాధానం లేదు. పోనీ ఉందనుకుంటే ఈ వ్యాసం చదివే ఎవరైనా నాకు మూడు మేకులు అని వాక్యంలో చూపించండి. ఈ నంబర్ కి వాట్సప్ చెయ్యండి లేదా ఇదే నంబర్ కి కాల్ చేసి చెప్పండి.

ఇక్కడ ఈ మతోన్మాధులకు తెలియని ఒక రహస్యం ఉంది. ఇంతకీ ఆయన సిలువపై చనిపోయాడా లేక మ్రాను మీద చనిపోయాడా అనేది ముందు ఈ గుడ్డి మతోన్మాధులు తెలుసుకోవాలి. అప్పుడు అడగాలి పిచ్చి ప్రశ్నలు. ముందు అది తెలుసుకుని అడగండిరా బాబు :

మొత్తం మీద మేకులు (మూడా లేక రెండా? అనేది తర్వాత చూద్దాం) పీక్కోలేకపోయాడు అనేది వీరి టార్గెట్. అంటే వీళ్ళు బైబిల్ నమ్ముతారన్నమాట. బైబిల్లో ఈ ఒక్క ముక్కే నమ్ముతారా లేక బైబిల్లో వ్రాసినవన్నీ నమ్ముతారా అనేది తెలుసుకుంటే.... మొత్తం మీద బైబిల్లో వ్రాసి ఉన్నది నమ్ముతారు అనడానికి ఏమీ సందేహం లేదు.

ఈ మతోన్మాధ సేనలు (మార్కు 5:9) మేకులు పీక్కోలేకపోయాడు అని అంటున్నారు గదా! మరి మేకులు పీక్కోలెకపోయాడు అనే వీరు మ్రాను మీదనుండి శవంగా క్రిందకు దింపబడి సమాధి చేయబడి మూడురోజులైన తరువాత ఎలా పునఋుత్థానుడయ్యాడు? అప్పుడు మరి ఆ శక్తి ఎలా ఈయనకు ఉందో ఈ గుడ్డి మతోన్మాధులు గ్రహించాలి గదా! అదెందుకు గ్రహించలేకపోతున్నారు? ఏదో అసమర్ధుడు అని చెప్పాలనుకున్న వీరు ఆయన సమర్ధత గురించి కూడా మాట్లాడాలి గదా! ఎందుచేతంటే వీళ్ళు బైబిలు చదివే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు గదా!

ఒక ముస్లిం సహోదరుడు ఏమన్నాడో తెలుసా?

అంజూరపు చెట్టున కాయలు ఉన్నవో లేక ఆకులు ఉన్నవో సరిగ్గా తెలియని వాడు దేవుడేమిటి అని అడిగాడు. (అంటే ఆయన చూపు కొంచెం దూరంలో ఉన్న అంజూరపు చెట్టున వున్నవాటిని కూడా చూడలేని చూపు అని చెప్పడానికి చెప్పాడు.)

అప్పుడు నేను అడిగా...

సముద్రంలో గేలం వేసి చేప కడుపులోని షెకెల్ తీసుకురమ్మంటాడు మరి అది ఎలా చూసాడు అని?

మత్తయి 17:27. అయినను మనము వారికి అభ్యంతరము కలుగజేయకుండునట్లు నీవు సముద్రమునకు పోయి, గాలము వేసి, మొదట పైకివచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచినయెడల ఒక షెకెలు దొరకును; దానిని తీసికొని నా కొరకును నీకొరకును వారికిమ్మని అతనితో చెప్పెను.

ఇక్కడ ఒక విషయం మీరు అర్దం చేసుకోవాలి: విమర్శకుల కళ్ళు ఒకరకంగా ఉంటాయి.. విశ్వసించేవారి కళ్ళు ఇంకో రకంగా ఉంటాయి.

ముస్లిం అనే ఎవరైన సరే...యషువ మెస్సీయను కేవలం ఒక ప్రవక్తగా నమ్ముతారు గాని దేవునిగా అంగీకరించరు. ఎందుకంటే వాళ్ళ మత గ్రంధమైన ఖురాన్ అదే చెప్తుంది. (5:75)

మర్యమ్ కుమారుడు మసీ'హ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా అనేక ప్రవక్తలు గతించారు. (5:75)

బైబిల్ అయితే ఆయన దేవుడు : శరీరము ధరించి వచ్చిన దేవుడు అని ఖంఢితంగా చెపుతుంది. ప్రపంచములో మీరు ఎవర్ని తీసుకువచ్చినా నేను ఆయన దేవుడు అని ప్రూవ్ చేసి చూపిస్తాను. బైబిల్లో ఇది నా మెయిన్ సబ్జెక్ట్.

ఇతర విశ్వాసులను దూషించకండి దూషిస్తే వారు అల్లహ్ ను దూషిస్తారు అని ఖురాన్ లో ఉంది (6:108)

"మరియు అల్లాహ్‌ను వదలి వారు ప్రార్థిస్తున్న ఇతరులను (వారి దైవాలను) మీరు దూషించకండి. ఎందుకంటే, వారు ద్వేషంతో, అజ్ఞానంతో అల్లాహ్‌ను దూషించవచ్చు!" (6:108)

అందుకే ఇతర మత గ్రంధాలను ఎవరూ దూషించకూడదు. మొన్న ఒకాయన అంటున్నాడు...

ఎందుకయ్యా నువ్వు క్రైస్తవులను అలా దూషిస్తున్నావు అని అంటే....

వాడు మా అమ్మని తిట్టాడు గనుక నేను వాళ్ళ అమ్మను తిడుతున్నాను.

మా బాబుని తిడితే వాళ్ళ బాబును తిడతాను.. ఇది వరస. అర్దం అయ్యిందనుకుంటాను. అప్పుడు నేను అతనికి చెప్పాను.

మీ అమ్మను దూషించిన వానిని పళ్ళు రాలగొట్టు అంతేగాని వాళ్ళ అమ్మను ఎందుకు తిట్టడం? ముందు అది నేర్చుకో మన్నాను. ఇది కూడా ఒకరకంగా తప్పించుకోవడానికి చెపుతున్న మాటే గాని ఇందులో నిజం లేదు.

బైబిల్లో కూడా ఎక్కడా ఇతర దేవుళ్ళను దూషించమని చెప్పలేదు.

"అ.కార్య 19:37 మీరు ఈ మనుష్యులను తీసికొనివచ్చితిరి. వీరు గుడి దోచినవారు కారు, మన దేవతను దూషింపను లేదు."

అపోస్తలులు ఎవరు వాళ్ళ గుడులు దోచినవారు కారు, వాళ్ళ దేవతలను దూషించినవారు కారు. వారినే మనం మాదిరిగా పెట్టుకుని జీవించాలి.

ముందు మన తప్పు లేకుండా మనం చూసుకోవాలి. అనవసరంగా మన జోలికి వస్తే వాయించి వదిలిపెట్టాలి. అది నేర్చుకుంటే సరిపోతుంది.

ఇప్పుడు నా ప్రశ్న ఏమిటంటే... మేకులు పీక్కోలేనివాడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు అని బైబిల్ చెపుతుంది? మరి ఆయన ఎలా పరలోకంలో ఉన్నాడు? ఆయన ఇప్పటికీ సజీవంగానే ఉన్నాడని బబిలి చెపుతుంది. దానికి నీ సమాధానం ఏమిటి?

ఒకసారి అసలు ఆయన పుట్టలేదని అంటావు. ఆయనకు చరిత్ర లేదంటావు. ఇలా రకరకాలుగా మాట్లాడే నువ్వు మతోన్మాదివి కాక ఎలా మనిషివో ఋుజువుచేసుకో.... నీవు ఆయనపై వాగే ప్రతి విమర్శ ముందు అసలు నీవు నిలబడగలవా? గాలికి వాగడమే గాని సూటిగా దమ్ము కలిగి నిలబడగలవా? అసలు నీవు ఏ మాటకు నిలబడతావు?

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset Malikipuram - 533253, E.G.Dt., and Published at Malikipuram Editor Issac E. kusuma. All rights reserved